నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గురువారం
25 ఏప్రిల్
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

# జీవీ జిందాబాద్

- నినాదాలతో, దరిల్లిన వినుకొండ
- అట్టహాసంగా నామినేషన్ దాఖలు
- నామినేషన్‌కు హాజరైన మాజీ ఎమ్మెల్యే మక్కెన, సత్తెనపల్లి అభ్యర్థి కన్నా
- సునామీలా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్ళు,జన సైనికులు, బీజేపీ శ్రేణులు

**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జీవి ఆంజనేయులు నామినేషన్ కార్యక్రమం బుధవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు.దారి పొడవునా మహిళలు హారతులతో స్వాగతం పలుకుతూ జై జీవి నినాదాలతో హోరెత్తించారు.తొలత నలబోతుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ యువతని ఎంతో ఆకర్శించింది. ఇంటి వద్ద నుండి బయలుదేరిన జీవి అన్ని గుడిలోకి వెళ్లి ప్రత్యేక

మిగతా 2వ పేజీలో





# మాచర్లలో కూటమికి పోటెత్తిన జనం



**పండగలా రెపరెపలాడిన పసుపు జెండా..**
**ఎండను సైతం లెక్కచేయకుండా అభిమానుల కోలాహలం**

**మాచర్ల మేజర్ న్యూస్**

మాచర్ల టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి నామినేషన్ కార్యక్రమం బుధవారం వేలాది మంది టీడీపీ, జనసేన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో కోలాహలంగా జరిగింది. ముందుగా

మిగతా 2వ పేజీలో



# పేదల కలలు జగనన్నతోనే సాకారం

- రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి వైఎస్సార్ సీపీతోనే సాధ్యం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పేదల కలలు సాకారం కావాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు వెస్ట్ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. గుంటూరు నగరంలోని 29వ డివిజన్‌లో బుధవారం జరిగిన మనతో మన రజినమ్మ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు పెత్తందారుల కలలను సాకారం చేయడానికే అమరావతి రాజధాని ప్లాన్ చేశారని, ఆ కలను భగ్నం చేశారనే పెత్తందారులంతా ఒకటయ్యారని తెలిపారు. జగనన్న రాష్ట్రంలో పేదలందరి కలలను సాకారం చేయడానికి కృషి చేస్తున్నారని చెప్పారు.

**రాష్ట్రంలో అన్ని ప్రధాన నగరాల్లో గణనీయమైన అభివృద్ధి**

ఓ పక్క గ్రామాలను స్వయంసమృద్ధిగా చేయడంతో పాటు రాష్ట్రంలోని ప్రధాన నగరాలన్నింటిని కూడా అభివృద్ధి చేశారన్నారు. విజయవాడలో బెంజి సర్కిల్ ఫ్లై ఓవర్, కృష్ణానది కరకట్ట నిర్మాణం, అంబేడ్కర్ స్మృతివనం ద్వారా నగరానికి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చారన్నారు. మంగళగిరి, తాడేపల్లి మున్సిపాలిటీలను కలిపి మెగా కార్పొరేషన్ ఏర్పాటుచేశారని, తద్వారా గుంటూరు, విజయవాడల మధ్య హైవేకు రెండు వైపులా మొత్తం అభివృద్ధి చెందుతోందన్నారు. విశాఖపట్నంను రాష్ట్రానికే తలమానికంగా అభివృద్ధి

మిగతా 2వ పేజీలో





# శివన్న నామినేషన్‌కు జన సునామీ

- భారీగా తరలివచ్చిన తెనాలి ప్రజలు
- వేలాది మంది అభిమానులతో భారీ ర్యాలీ
- నామినేషన్ దాఖలు చేసిన శివకుమార్

**తెనాలి, మేజర్ న్యూస్**

సార్వత్రిక ఎన్నికలలో భాగంగా తెనాలి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్దిగా అన్నాబత్తుని బుధవారం శివకుమార్ నామినేషన్ దాఖలు చేశారు. తొలుత నందులపేటలోని జూమియా మసీదు

మిగతా 2వ పేజీలో



## జీవీ జిందాబాద్

(మొదటి పేజీ తరువాయి)

పూజలు నిర్వహించారు.ర్యాలీ మొదలైన కారంపూడి రోడ్ లో గల కరెంట్ ఆఫీస్ వద్దకు10గంటలకు చేరుకొని ప్రచార రథం ఎక్కి నామినేషన్ మహోత్సవాన్ని ప్రారంభించారు.కరెంట్ ఆఫీస్ వద్ద నుండి బస్టాండ్,శివ స్తూపం సెంటర్ మీదగా ప్రధాన రహదారిపై ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయంకు 2 గంటలకు చేరుకున్నారు.ప్రచార రథంపై స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు విగ్రహంఏర్పాటు చేసి జీవి తన స్వామి భక్తి నిరూపించుకున్నారు.ఎన్టీఆర్ విగ్రహం ప్రజలను ఎంత ఆకర్షించింది.అశేష జనసమూహం మధ్య అడుగడుగునా జననీరాజనాలతో జీవి నామినేషన్ ఉత్సవం సాగింది. అనంతరం కుటుంబ సభ్యులు, కూటమి పార్టీల నాయకుల సమక్షంలో టిడిపి,జనసేన,బిజెపిపార్టీలో ఉమ్మడి అభ్యర్థిగా జీవీ ఆంజనేయులు ఎమ్మార్వో ఆఫీస్ నందునామినేషన్ వేశారు.నామినేషన్ వేసిన అనంతరం విలేకరుల సమావేశంలో జీవి,మక్కెన మాట్లాడారు.జీవి మాట్లాడుతూ అస్తవ్యస్తంగా ఉన్న ఈ ప్రాజెక్టులు అన్నిటిని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే పూర్తి చేస్తామని తెలిపారు. వినుకొండ నీటి సమస్యను పూర్తి చేస్తామని, వరికి పొడిచిన ప్రాజెక్టు పూర్తి చేస్తామని, రామలింగేశ్వర స్వామి గుడిని కూడా మా హయాంలోనే పూర్తి చేస్తామని, అలాగే ఘాట్ రోడ్డు కూడా పూర్తి చేసే హామీ ఇస్తున్నానని ప్రజలకు తెలియజేశారు. మక్కిన మాట్లాడుతూ మేమిద్దరం కృష్ణార్జున లాంటి వారు మని దాన్ని జీర్ణించుకోలేక బొల్లా అనేక తప్పుడు కూతలు కోస్తున్నాడని అన్నారు. చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నమ్మి నేను పార్టీ లోకి వచ్చాను అని అన్నారు.ఇక్కడ ఎమ్మెల్యేగా జీవిని,ఎంపీగా కృష్ణదేవరాలను గెలిపించుకోవడం మనందరి బాధ్యత అని దానికోసం మనందరం సమిష్టిగా ఎంతో కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల లీలావతి, గోనుగుంట్ల హరీష్బాబు, కొంజేటి నాగ శ్రీను, నిశంకర శ్రీనివాసరావు,మేడం రమేష్, లాయర్ రామ కోటేశ్వరావు,మీసాల మురళి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాచర్లలో కూటమికి పోటెత్తిన జనం

(మొదటి పేజీ తరువాయి)

మాచర్ల పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో బ్రహ్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాచర్ల పట్టణంలో బాణసంచా కాలుస్తూ,నృత్యాలు చేస్తూ టీడీపీ,జనసేన, బీజేపీ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు హంగామా చేశారు. వేలాది మంది కార్యకర్తలు తరలిరావడంతో మాచర్ల పట్టణంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ట్రాఫిక్ స్తంభించిపోయింది. కార్యకర్తలు బుధవారం ఉదయం నుండి చేరుకొని జెండాలు చేపట్టి జేజేలు కొట్టుకుంటూ పట్టణంలో హల్చల్ చేశారు. సుమారు మూడు కిలోమీటర్ల దూరం కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది.పెద్దలో వచ్చిన ప్రజలను కంట్రోల్ చేసేందుకు పోలీసులు కష్టపడాల్సి వచ్చింది. నామినేషన్ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డితో పాటు నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయులు, గురజాల టీడీపీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు, చిరుమామిళ్ళ మధు పాల్గొన్నారు.అనంతరం జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మాచర్లలో ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరుల అరాచకాలు తారాస్థాయికి చేరాయన్నారు. మాచర్ల నియోజకవర్గంలో సమాన్యులను ఎమ్మెల్యే పిన్నెల్లి భయబ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తనని ఎమ్మెల్యే గా గెలిపిస్తే మాచర్ల లో ప్రజలకు రక్షణ కల్పిస్తానని చెప్పారు.మాచర్ల ను దోపిడీ చేసిన పిన్నెల్లి సోదరులను తరిమికొట్టాలన్నారు. టీడీపీ విజయం ప్రజా విజయంగా అభివర్ణించారు. తనకు ఇల్లు లేదు ఇల్లు లేదు అంటూ పిన్నెల్లి సోదరులు అనేకసార్లు ఎద్దేవా చేయడంతో మా అన్న నాకు ఇల్లు కట్టించాడన్నారు. కానీ మీరు ప్రజలను దోచుకుని సంపాదించిన డబ్బుతో పెద్ద పెద్ద భవంతులు కట్టుకున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెదేపా,జనసేన, బీజేపీ నాయకులు ఎనుముల మురళీధర్ రెడ్డి, నక్షత్ర ప్రసాదు, పులిహరి,విద్యా ధరణి మురళి, పేరువాల పుల్లారావు, యువనాయకులు జూలకంటి అక్కిరెడ్డి,కుర్రిశివారెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల రూబెన్,మాచర్ల డానియల్,జరుగుమల్ల రాజారావు, రాజబోయిన మధు,గుండాల శ్రీను ఎస్సీ సెల్ నాయకులు సాతులూరి కుమార్, బొల్లెద్దులప్రకాష్, మాచర్ల వాసు, కంభంపాటి దానం బాబు, మాచర్ల బాబు, సాతులూరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పేదల కలలు జగనన్నతోనే సాకారం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారని, ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో ఫ్లై ఓవర్ నిర్మాణం చేశారని చెప్పారు. గుంటూరు నగరంలో ప్రధాన రహదారులన్నీ నిర్మాణం చేశామని, గాంధీ పార్కు, శిల్పారామంలను అభివృద్ధి చేసి ప్రారంభించామని చెప్పారు. గుంటూరు వెస్ట్ నుంచి పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే నియోజకవర్గంలో మున్నెన్నడూ జరగనంత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.

**టీడీపీకి భంగపాటు తప్పదు : ఎమ్మెల్యే మద్దాలి గిరి**

తెలుగుదేశం పార్టీకి ఈ ఎన్నికల్లోనూ భంగపాటు తప్పదని ఎమ్మెల్యే మద్దాలి గిరి తెలిపారు. గుంటూరు పశ్చిమలో వైసీపీ జెండా ఎగురవేయబోతున్నామని స్పష్టం చేశారు. జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. చేసిన మేలును ప్రజలు ఎవరూ మరిచిపోరని చెప్పారు. డివిజన్ పరిధిలోని మహబూబ్ నగర్, శ్రీరామ్ నగర్, వెంకట కృష్ణ తదితర కాలనీల్లో మంత్రి రజిని పర్యటించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ షేక్ రోషన్, వైఎస్సార్ సీపీ నాయకులు, మాజీ కార్పొరేటర్ ఎస్.కె.సైదా, రామిరెడ్డి, వెంకటరెడ్డి, రమేష్, మజీద్, ఈశ్వరరావు, మున్నా, మాధవరావు పాల్గొన్నారు.

# స్టికర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదాం : గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరులో నటన చేసే వలస పక్షులకు స్థానం లేదని,అభివృద్ధి, సంక్షేమం చేసే వారికి మాత్రమే ప్రజలు పట్టంకడతారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి పేర్కొన్నారు. బుధవారం గుంటూరు 32 బ్రాడీపేట,36 డివిజన్ స్థంబాలగురువు లో మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాదె వెంకటేశ్వరావు, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, బీజేపీ వనమా నరేంద్ర లు హజరయ్యి గళ్ళా మాధవితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాబును మళ్ళీ రప్పిద్దాం అంటూ మహిళలు నినాదాలు చేసారు. ఈ సందర్భముగా డివిజన్ లో వైసిపి కి చెందిన 50కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరి గళ్ళా




మాధవి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేస్తే జగన్ రెడ్డి పరిపాలన చేయటం చేతకాక ఇంటింటికి స్టిక్కర్లను అంటించి ప్రచారం చేసుకుని గతంలో స్టిక్కర్లను అంటించారు. ఈ క్రమంలో ప్రచారము నిర్వహిస్తున్న నాకు అనేక ఇళ్ల మీద జగన్ రెడ్డి స్టిక్కర్లు ఉండటం చూసి ప్రజలను అడిగాను. టిడిపికి ఓటు వేస్తామని చెప్పి జగన్ రెడ్డి ఫోటో ఎందుకు పెట్టుకున్నారు అంటే జగన్ రెడ్డి స్టిక్కర్ పీకితే వచ్చే సంక్షేమ పథకాలను ఆపివేస్తారని ఇళ్ల పట్టాలు అమ్మఒడిలాంటి పథకాలు నిలిపివేస్తామని భయంతోటి తాము స్టిక్కర్ల ను ఉంచామని ఆవేదన వ్యక్తం చేశారనీ ప్రజల్ని భయపెట్టి, బెదిరించి మీరు పరిపాలన చేయలేరని, మిమ్మల్ని మరో 20 రోజుల్లోనే ఇంట్లో కూర్చో బెడతామని మాధవి హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షుడు జుపిటర్ ప్రసాద్, బండారు రాధికా, తెలంగాణ శ్రీను, గూడపాటి రమేష్,కట్టా కాళిదాస్, నేపాకా పద్మ, హుసేన్, జయంతి తదితరులు పాల్గొన్నారు.

# వైస్సార్సీపీ ప్రభుత్వంలో వ్యాపారులకు ఇబ్బందులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వైస్సార్సీపీ ప్రభుత్వం లోనే వాణిజ్య వ్యాపారులను అనేక ఇబ్బందులకు గురి చేసిందని, అడ్డమైన పన్నులు విధించి ఆర్థికంగా ఎదగనివ్వలేదని కూటమి గుంటూరు తూర్పు నియోజకవర్గ అభ్యర్థి మొహమ్మద్ నసీర్ తెలిపారు. బుధవారం కాకాని రోడ్ లోని వైష్ణవి కాంప్లెక్స్ లోని దుకాణ సముదాయ వ్యాపారులను కలసి తనను, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ను గెలిపించాలని, సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అనేక రూపంలో



పన్నులు వసూలు చేయటంతో వ్యాపారులు దెబ్బతిన్నారని, వారికి ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోగా నూతనంగా వ్యాపారాలు

### గుంటూరు తూర్పు తెదేపా అభ్యర్థి నసీర్ విమర్శ

చేయాలనుకునే వారికి ప్రోత్సహించలేదని దుయ్యాబట్టారు. కార్యక్రమం లో జనసేన నగర అధ్యక్షుడు నేరెళ్ల సురేష్, తెదేపా వాణిజ్య విభాగం నాయకులు అల్లం కన్నా, వైష్ణవి కంప్లెక్స్ అధ్యక్షుడు ఐ. వాసు, కార్యదర్శి గుప్తా, తెదేపా నాయకులు కొణకళ్ల సత్యం, పుట్టా దుర్గాప్రసాద్, కనకరావు,శిఖకొల్లి అభి, అమర బాల, గజవెల్లి అంకారావు, బద్రీనాథ్, గణేష్, జనసేన నాయకులు ఆనంద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు..

# గుంటూరు వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటుదాం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

'ప్రజాభిమానం ఎంత బలంగా ఉందనేది టిడిపి నాయకుల నామినేషన్ వైభవంతోనే స్పష్టమైంది. అసలు కథ ఇప్పుడే మొదలైంది... ప్రపంచాన్ని గుంటూరు వైపు తలతిప్పి చూసేలా చేస్తాను.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్



పెమ్మసాని చంద్రశేఖర్ గారు అన్నారు. నగరంలోని స్థానిక 42 రెండవ డివిజన్లో గల వికాస్ నగర్, నవభారత్ నగర్ లోని అపార్ట్మెంట్ వాసులను పెమ్మసాని గారు మంగళవారం కలిసి మాట్లాడారు. ఇప్పుడు కళ్ళ ముందు కనిపిస్తున్న రోడ్లన్నీ టిడిపి ప్రభుత్వంలో వేసినవే తప్ప వైసిపి వచ్చాక ఒక్క రోడ్డు కూడా పడలేదని చెప్పారు. రోడ్లు వేసి, నీళ్లు ఇచ్చి, సౌకర్యాలు కల్పించడం కంటే ఆ ఖర్చులో సగం డబ్బుతో ఓట్లు కొనుగోలు చేస్తే సరిపోతుందని ఈ దిక్కుమాలిన ప్రభుత్వం భావిస్తోంది అన్నారు. తాము నిజాయితీగా సంపాదించిన ఆర్జనతో ఫ్లెక్సీలు వేసుకున్నామన్నారు. అంతేగాని ప్రజలను పట్టి పీడించి, వేధించి మరీ వసూలు చేసిన వైసీపీ అభ్యర్థి

### 42వ డివిజన్ అపార్ట్మెంట్ వాసులతో పెమ్మసాని

విడుదల రజనీలాగా అక్రమ సంపాదనతో ఫ్లెక్సీలు వేసి రోడ్లకు అడ్డదిడ్డంగా ప్రచారం చేసుకోవడం తమకు చేతకాదు అన్నారు. అలాగే నియోజకవర్గ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల ఫలితం తాము నిర్వహించిన నామినేషన్ పర్వంతోనే వైసీపీకి అర్థమయిపోయిందని అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం సత్తా ఏంటో మెజార్టీ రూపంలో ప్రజలే చూపించాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో గంజాయి, మత్తుమందు, కల్తీ మద్యం విచ్చలవిడిగా పెరిగిపోయాయని, ఈ అరాచకాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆమె తెలిపారు.

# శివన్న నామినేషన్‌కు జన సునామీ

(మొదటి పేజీ తరువాయి)

వద్ద నిర్వహించిన ప్రత్యేక దువా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గంగానమ్మపేటలోని గంగానమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.తరువాత టౌన్ చర్చిలో ఏర్పాటు చేసిన ప్రార్థనలో పాల్గొన్నారు.అనంతరం బోసు రోడ్డులోని వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో పూజ కార్యక్రమంలో పాల్గొని భారీ జన సునామీతో అభిమానులతో ర్యాలీగా బయలుదేరి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైసీపీ గెలిపిస్తే ప్రజలకు సామాజిక చైతన్యం తీసుకురావడమే కాకుండా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలు తలెత్తుకునేలా చేస్తుందన్నారు.ఎమ్మెల్యే అంటే మనవాడు,అందరివాడు,మనమధ్య ఉండేవాడు కావాలే కానీ కేవలం ఎన్నికలకు తెనాలి వచ్చే వారిని నమొద్దన్నారు.ఈ ఐదేళ్లల్లో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను ఓదార్చుతూ మీ మధ్యనే ఉన్నానన్నారు. ఎన్టీఆర్ కి వెన్నుపోటు పొడిచిన నాదెండ్ల భాస్కరరావు కుమారుడు మనోహర్ మూడు జెండాలతో, అదే ఎన్టీఆర్ కి నమ్మకంగా ఉన్న మాజీమంత్రి అన్నాబత్తుని సత్యన్నారాయణ కుమారుడైన నేను ఒకే జెండాతో వస్తున్నాము కాబట్టి విశ్వసనీయతకు,నిజాయితీ అద్దం పట్టేలా తెనాలిలో ఈ ఎన్నికలు జరుగుతాయన్నారు.

**భారీగా తరలివచ్చిన తెనాలి ప్రజలు**

ఐదేళ్ల వైసీపీ పాలనలో సంక్షేమం పొందిన ప్రతి ఒక్క పేదవాడు అన్నాబత్తుని శివకుమార్ నామినేషన్ కు స్వచ్ఛధంగా తరలివచ్చి నాయకుడికి భారీ గజామాలలు,పూలదండలతో హారతుల నడుమ నామినేషన్ కార్యక్రమం భారీగా నిర్వహించారు.శివకుమార్ నామినేషన్ తో బోసు రోడ్డు కిక్కిరిసిపోయింది.2024లో ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,తెనాలికి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అని నినాదాలు చేశారు. భారీ ఊరేగింపుతో శివకుమార్ ని,పార్లమెంటు అభ్యర్థి కిలారి రోశయ్యను,మద్దాలి గిరిధర్ ను ఎడ్లబండిపై తీసుకువచ్చారు. వందలాది ఫ్లెక్ఆర్డులు, పెద్ద పెద్ద వైసీపీ జెండాలతో పండుగ వాతావరణాన్ని తలపించారు. బుధవారం ఉదయం నుంచే తెనాలి మొత్తం వైసీపీ జెండాలతో డీజేలతో మారుమ్రోగింది. చిన్న, పెద్ద ఎండను సైతం లెక్కచేయ కుండా వృద్ధులు కూడా ఈ నామినేషన్ లో పాల్గొని అయిపోయేంత వరకు ప్రతి ఒక్క అభిమాని, కార్యకర్త, వైసీపీ శ్రేణులు, మహిళలు దైర్యంగా నిలబడ్డారు.

# కోలాహలంగా పొన్నూరు తెదేపా అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ నామినేషన్



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు తెదేపా అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ నామినేషన్ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. నామినేషన్ కార్యక్రమానికి స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు అడుగడుగునా ధూళిపాళ్ళకు ప్రజల బ్రహ్మరథం పట్టారు. విజయోత్సవాన్ని తలపించిన నామినేషన్ కార్యక్రమం.

పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన–బీజేపీ బలపర్చిన టీడీపీ అభ్యర్థిగా ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ బుధవారం నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. చింతలపూ డిలోని తన స్వగృహంలో తన తండ్రి స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి నివాళులర్పించిన అనంతరం పొన్నూరు ప్రజలు, అభిమానులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తల కోలాహలం నడుమ బయలు దేరిన వెళ్లిన ఆయనకు అడుగుడుగునా పొన్నూరు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. విజయీభవా అంటూ ప్రజల ఆశీర్వాదల నడుమ ఆర్వో కార్యాలయానికి తరలివెళ్లారు. పొన్నూరు మున్సిపల్ కార్యాలయంలో కుటుంబ సభ్యులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల సమక్షంలో ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గీతం యజ్ఞం ఇటు గేట్ కూడా అని నమస్తే సార్ బాగున్నారా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా తనతో పాటు తన కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలతో పాటు కేసుల వివరాలను కూడా అందులో పొందుపరిచారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ త్వరలోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి దోపిడి పాలన అంతం కాబోతుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యం అన్నారు. ప్రజలు తనకు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పొన్నూరు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ వడ్రాణం మార్కండేయ బాబు, మాజీ శాసన సభ్యులు రావి వెంకటరమణ, కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నాయకులు మంగళగిరి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్

మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి టీడీపీ వ్యవస్థాపక నాయకులు, మంగళగిరి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వల్లభనేని సాయి ప్రసాద్ బుధవారం సాయంత్రం మృతి చెందారు. ఆయన గత కొంతకాలం గా అనారోగ్యం తో బాధ పడుతూ ఇంటికే పరిమితం అయ్యారు. సాయి ప్రసాద్ బుధవారం ఆయన స్వగృహంలో శివైక్యం చెందారు. ఆయనకు భార్య ఒక కుమారుడు, ఒక కుమార్తె కలరు. ఆయన కృష్ణాజిల్లా పామర్రు ప్రాంతానికి చెందిన గంటికుంట గ్రామానికి చెందినవారు. ఆయన మంగళగిరి ప్రాంతంలోని నాగార్జున యూనివర్సిటీలో ఉద్యోగ నిమిత్తం కృష్ణాజిల్లా నుండి మంగళగిరి కి వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. నందమూరి తారకరామారావు తెలుగు దేశం పార్టీ స్థాపించి నప్పటి నుండి సాయి ప్రసాద్ తెలుగుదేశం పార్టీ పట్ల ఆసక్తిగా ఉండేవారు. 1984 లో మంగళగిరి నియోజకవర్గం నుండి డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు రెండవసారి గెలు పొందడం జరిగింది. అనంతరం ఆయన ఎన్టీఆర్ క్యాబినెట్లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేశారు. ఆనాడు నాగార్జున యూనివర్సిటీలో ఉన్నత పదవిలో ఉన్న సాయి ప్రసాద్ డాక్టర్ ఎం ఎస్ ఎస్ కోటేశ్వరావు వద్ద పీఏ గా పనిచేశారు. ఎగ్జామినేషన్ కంట్రోలర్ గా పనిచేసి రిటైర్డ్ అయ్యారు. అనంతరం ఆయన పార్టీ పట్ల అంకితభావంతో



పనిచేసేవారు. మంగళగిరి ప్రాంతంలో పార్టీ ఎదుగుదలకు ఎంతగానో కృషి చేశారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండేవారు. ఆయన మృదుభాషి, సౌమ్యుడుగా పేరుపొందారు. కార్యకర్తలకు నేతలకు తలలో నాలుకలా మెలిగేవారు. నాగార్జున యూనివర్సిటీలో పనిచేసేటప్పుడు నిరుద్యోగులకు ఎంతో సాయం అందించేవారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గా 2017- 19 మధ్య కాలంలో ఆయన వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పనిచేశారు. పదవీ కాలం ముగిసిన తర్వాత ఆయన అస్వస్థతకు గురి అయ్యారు. బయటకు రాలేక ఇంటికే పరిమితమయ్యారు. ఆనాటి నుండి అనారోగ్యానికి చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం ఆయన స్వగృహంలో అంతిమ శ్వాస విడిచారు. కాగా ఆయన కుమారుడు వల్లభనేని భార్గవ్ టిడిపి పట్ల అంకితభావంతో పనిచేస్తున్నారు. ఆయన సేవలు చిరస్మరణీయం..నారా లోకేష్ సంతాపం తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులలో ఒకరు మంగళగిరి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, టిడిపి సీనియర్ నేత వల్లభనేని సాయిప్రసాద్ మృతి పట్ల టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఓ సీనియర్ నేతను కోల్పోయిందని నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత డాక్టర్ ఎం ఎస్ ఎస్ కోటేశ్వర రావుకు అత్యంత సన్ని హితులుగా పేరు పొంది, పార్టీ కోసం కృషిచేసి అసువులు బాసిన సాయి ప్రసాద్ కు అశ్రు నివాళులు అర్పించారు. సాయి ప్రసాద్ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సాయి ప్రసాద్ మరణ వార్త వినిన వెంటనే టిడిపి నేతలు, కార్యకర్తలు పట్టణ ప్రముఖులు, ఇతర పార్టీల నేతలు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి ఆయన భౌతిక కాయం పై పోలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. గురువారం ఉదయం అంతిమ సంస్కారాలు జరుగుతాయని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కార్పెంటర్ షేక్ మౌలాలి కు ఆర్థిక సహాయం



పొన్నూరు మేజర్ న్యూస్ : వడ్రంగి వృత్తి చేసుకుం టూ జీవనం సాగిస్తూ గుండె జబ్బు అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ మౌలాలి కు ది పొన్నూరు నిడుబ్రోలు వడ్రంగి పని వారల సేవా సంఘం తరపున బుధవారం రూ10,000 ఆర్థిక సహాయా న్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ది పొన్నూరు నిడుబ్రోలు వడ్రంగి పని వారల సేవా సంఘం అధ్యక్షులు బత్తిన శ్రీనివాసరావు మాట్లాడుతూ చేతి పని వారలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. వడ్రంగి పని వారిని ఆరోగ్య భీమా ఇన్సూరెన్స్ కల్పించడం ద్వారా భరోసా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నిడుబ్రోలు వడ్రంగి పని వారల సేవా సంఘం అధ్యక్షులు బత్తిన శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు లక్ష్మీ శ్రీనివాసరావు కార్యదర్శి షేక్ కీజర్ జానీ, దోప్పలపూడి విజయ్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పెద్దకూరపాడు తెదేపా ఉమ్మడి పార్టీల అభ్యర్థి భాష్యం ప్రవీణ్ నామినేషన్

పెదకూరపాడు మేజర్ న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం ఉమ్మడి పార్టీల అభ్యర్థి భాష్యం ప్రవీణ్ గురువారం నామినేషన్ పెద్దకూరపాడు లోని ఎమ్మార్వో కార్యాలయం నందు వేయనున్నట్లు ఆయన కార్యాలయ సిబ్బంది తెలియజేశారు. ఉదయం 9 గంటలకు అమరావతి లోని అంబేద్కర్ విగ్రహ కూడలి నుండి భారీ ర్యాలీతో లింగాపురం, పరస, 75 తాళ్లూరు ,పెదకూరపాడు అంబేద్కర్ విగ్రహ కూడలి మీదుగా పెదకూరపాడు ఆర్.ఓ కార్యాలయం చేరుకొని నామినేషన్ సమర్పించనున్నట్లు తెలిపారు. పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి ఆశీర్వదించాల్సిందిగా ప్రవీణ్ కోరారు.



# 25, 26న యూపీహెచ్సీలో ఉచిత కిడ్నీ పరీక్షలు



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరా నగర్ యూపీహెచ్సీలో ఈనెల 25, 26 తేదీలలో ఉచితంగా కిడ్నీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు ఐదు సంవత్సరాల నుంచి దీర్ఘకాలికంగా బీపీ, షుగర్ లతో బాధపడే వారికి, కిడ్నీ సమస్యలు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు, గుండెకు స్టంట్ వేయించుకున్న వారు కూడా ప్రస్తుతం వాడుతున్న మందులతో హెల్త్ సెంటర్ కి వచ్చి కిడ్నీ పరీక్షలు చేయించుకోవచ్చున్నారు. ఉదయం 9 గంటల నుంచి నాలుగు గంటల వరకు పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. సంబంధిత వ్యాధులు ఉన్న రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనూష విజ్ఞప్తి చేశారు.

# పొన్నూరులో ఐదు నామినేషన్ దాఖలు



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గానికి బుధవారం 5 నామినేషన్ దాఖలయ్యాయి. పొన్నూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిని ఏ లక్ష్మి కుమారి తెలిపిన వివరాల ప్రకారం తెలుగుదేశం పార్టీ తరఫున ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మూడు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఆయనతోపాటు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సతీమణి జ్యోతిర్మయి ఒక సెట్టు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున షేక్ మస్తాన్ వలి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అంబటి మురళీకృష్ణ రెండు సెట్ల నామినేషన్లు, జై భీమ్రావు భారత్ పార్టీ తరఫున మొద్దు సాంబశివరావు లు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్వో ఏ లక్ష్మీకుమారి తెలిపారు.

# అత్యుత్సాహం ప్రదర్శించిన తెదేపా కార్యకర్తలు పోలీసుల లాఠీ చార్జీ



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గానికి తెదేపా అభ్యర్థిగా ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ నామినేషన్ కార్యక్రమంలో కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఉదయం చింతలపూడి నుండి బయలుదేరిన ధూళిపాళ్ల నామినేషన్ ర్యాలీ మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ వరకు సాగింది. నామినేషన్ పర్వానికి ఐదుగురికి మాత్రమే కార్యాలయంలోనికి అనుమతి ఉండగా తెదేపా కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ లోపలికి వెళ్లేందుకు దూసుకుపోయారు. పోలీసులు నిలువరించిన కార్యకర్తలు ఏమాత్రం పట్టించుకోకుండా అత్యుత్సాహంతో లోనికి దూసుకుపోవటంతో పోలీసులు వారిపై లాఠీ లకు పని చెప్పక తప్పలేదు. దీంతో కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అధికారులు చొరవతో పరిస్థితిని చెక్కబెట్టారు.

## సత్తెనపల్లి నియోజకవర్గంలో 8 నామినేషన్లు




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలు - 2024 కు సంబంధించి 98- సత్తెనపల్లి నియోజకవర్గంలో బుధవారం మొత్తం ఎనిమిది నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి మురళీ కృష్ణ తెలియజేశారు. సత్తెన పల్లి అసెంబ్లీ నియోజకవర్గా నికి స్వతంత్ర అభ్యర్థులుగా ఎల్ రవికుమార్, కందుకూరి జకరయ్య, పి మణికంఠ, టి వెంకటేశ్వరరావు, మేకల సుబ్బారావు లు నామినేషన్ పత్రాలను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ అందజేసారు. కాగా జాతీయ ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ తరపున కూరపాటి డేవిడ్ రాజు, జై భారత్ నేషనల్ పార్టీ తరపున షేక్ దరియావలి, కాంగ్రెస్ పార్టీ తరపున చుక్కా చంద్రపాల్ నామినేషన్ లు వేశారు. జై భీమ్ రావు భారత్ పార్టీ తరపున జొన్నలగడ్డ విజయకుమార్ 2వ సెట్ నామినేషన్ పత్రంను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఇదిలా ఉండగా ఎన్నికల సిబ్బంది నామినేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత రిటర్నింగ్ అధికారి నామినేషన్ స్వీకరించారు.

## "బొర్రా" బలమెంత..?



సత్తెనపల్లి,మేజర్ న్యూస్: నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన బొర్రా వెంకట అప్పారావు సర్వత్రా చర్చనీయాంశం అయ్యారు. జనసేన నుండి టిక్కెట్ లభించక అసంతృప్తి చెందిన బొర్రా ఇప్పుడు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయటం తెలుగు దేశం నేతలకు మింగుడు పడటం లేదు.కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణకు బొర్రా చిక్కులు తెచ్చేలా ఉన్నారు.జనసేన అధినేత పవన్ నుండి పిలుపు రాక పోవటం,కన్నా చొరవ చూపక పోవటం వల్లే ఈ సమస్య వచ్చిందని అంటున్నారు.బొర్రా పోటీలో నిలిస్తే ఎన్ని ఓట్లు వస్తాయి..? ఎవరి ఓట్లు చీల్చుతారు..? బొర్రా బలమెంత..?అతని ప్రభావం ఎంత మేరకు ఉంటుంది..? అని లెక్కలు వేసుకుంటున్నారు. 400 కోట్ల ఆస్థు లతో ఆర్థికం గా కూడా గట్టిగానే ఉన్న బొర్రాను గెలుపు ఖాయం అనుకుని టిడిపి నేతలు ఆత్మ విశ్వాసంతో బొర్రాను లైట్ తీసుకుంటున్నారా..? లేక బొర్రా వస్తే తమ ప్రాధాన్యత తగ్గుతుందని కొందరు నేతలు ఇద్దరి మధ్యా గ్యాప్ సృష్టిస్తు న్నారా..? అనేది అర్థం కావటం లేదని కూటమిలో చర్చ జరుగు తుంది. ఈ నెల 29 వరకు నామినేషన్ ఉపసంహరించు కునేందుకు సమ యం ఉంది.మరి ఈలోగా కూటమి నేతలు బొర్రాను బుజ్జగిస్తారా ..? ఆ దిశగా కన్నా చొరవ చూపుతారా లేదా..? చర్చలు విఫలమైతే బొర్రా పోటీకి సై అంటే ప్రజలు ఎంత మేరకు ఆదరిస్తారు..? అనేది ఇంకొన్ని రోజులు వేచి చూడాలి.

## మేడే కరపత్రాన్ని ఆవిష్కరించిన పిడిఎం



పిడుగురాళ్ల,రూరల్ మేజర్ న్యూస్ : 138 వ మేడే ను కార్మికులంతా ఏకమై ఘనంగా నిర్వహించాలని ఎం సిపిఐ పల్నాడు జిల్లా అధ్యక్షులు ఓర్సు కృష్ణ కోరారు.ఈరోజు పిల్లుట్ల రోడ్డులోని సున్నపు బట్టీల దగ్గర మేడే కరపత్రా విష్కరణ నిర్వహించిన అనంతరం పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కార్మిక వర్గానికి వ్యతిరేకంగా సవరించడమే కాకుండా ప్రజల ప్రయోజనాల కోసం, జాతి ప్రయోజనాల కోసం నెలకొల్పిన ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పోరేట్ శక్తులకు అప్పగించడం దుర్మార్గమైన చర్యలని,ఎనిమిది గంటల పని అమలుకై ప్రతీ కార్మికుడు పోరాడాలన్నారు.ఈ 138 వ మేడే సందర్భంగా బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా తప్పనిసరిగా కార్మికులంతా ఏకమై నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిటియు నాయకులు వీర్లంకయ్య, కోటేశ్వరరావు, నారాయణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

## గురజాలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా-కాసు మహేష్ రెడ్డి



గురజాల, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గురజాల నియోజకవర్గ అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి నామినేషన్ బుధవారం విజయోత్సవ యాత్రల... ఉత్సాహపూరిత వాతావరణంలో అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా మార్కెట్ యార్డ్ వద్ద నుండి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ జన సందోహం మధ్య ర్యాలీగా వచ్చి ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రమణకాంత్ రెడ్డికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. క్షుణ్ణంగా నామినేషన్ పత్రాలను పరిశీలించిన ఆర్డీవో నామినేషన్ పత్రాలు స్వీకరించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం నుండి స్టేట్ బ్యాంకు ముందు ఏర్పాటుచేసిన సభ వరకు ర్యాలీగా వెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి సంక్షేమమే ఎజెండగా పాలన సాగించామని, ఇక్కడికి వచ్చిన ప్రజలను చూస్తే గెలుపు ఖాయంగా కనిపిస్తుందని, 2019 ఎన్నికలలో ఒక్క అవకాశం ఇవ్వండి... గురజాలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా అని మాట ఇచ్చినట్లు... గురజాలను గుండెల్లో పెట్టి చూసుకుంటున్నానని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి పెన్షన్, రేషన్ ఇస్తుంటే చంద్రబాబు నాయుడు ఎలక్షన్ కమిషన్ కి ఫిర్యాదు చేసి వాటిని కూడా అడ్డుకున్నారని విమర్శించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి గడప తొక్కి సమస్యలను తెలుసుకుని పరిష్కరించి, అభివృద్ధి చేసే కాసు మహేష్ రెడ్డి ఎమ్మెల్యేగా కావాలా...? పనికిరాని యరపతినేని ఎమ్మెల్యేగా కావాలా...? ఆలోచించమని కోరమన్నారు. పేద ప్రజలకు ఉచితంగా సంక్షేమాలు అందిస్తే సోమరిపోతులు అవుతారని... పేదలకు సంక్షేమాలు వద్దని విమర్శించే చంద్రబాబు నాయుడుకి 20 రోజుల్లో తమ ఓటుతో బుద్ధి చెప్పేందుకు ప్రజలు రెడీగా ఉన్నారని తెలిపారు. పరసగా ఏడుసార్లు పోటీ చేస్తున్నాను అని చెప్పుకునే యరపతినేని ఎప్పుడైనా మేనిఫెస్టో ప్రకటించారా అని ప్రశ్నించారు. మనల్ని కాపీ కొడుతూ మేనిఫెస్టో ప్రకటించిన యరపతినేని నీళు ఇస్తాం కాలేజీలో కడతామని చెప్పకుండా... దాచేపల్లిలో పేకాట క్లబ్బులు పెడతామని చెప్తున్నారన్నారు. రాబోయే సంవత్సర కాలంలో ప్రతి ఇంటికి పైపులైను వేసి కృష్ణ నీళ్లు ఇస్తామని తెలిపారు. యరపతినేని విసిరిన చాలెంజ్ కు పది నిమిషాలలో స్వీకరిస్తే.... నేను విసిరిన చాలెంజ్ కు 20 రోజులు అయినా సమాధానం చెప్పలేక పోయారని ఏద్దేవా చేశారు. గురజాలకు ఏం చేస్తాంమో చెప్పకుండా...మీసం ఉంది....నీకు ఉందా అని ప్రశ్నించే యరపతినేని... మీసం కాదు దమ్ము ఉండాలని అన్నారు. మిట్ట మధ్యాహ్నం అయినా తన నామినేషన్ కు వచ్చిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు కోమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ), వైద్యులు చింతలపూడి శ్రీనివాసరావు, అశోక్ బాబు, మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు, ఎంపీపీలు కోమ్మినేని నారాయణమ్మ బుజ్జి, వేముల చలమయ్య, నగర పంచాయతీ చైర్మన్ పోలు పవన్ మై వీరారెడ్డి, వైస్ చైర్మన్లు బడేజానీ, మన్నెం ప్రసాద్ రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కలకండ ఆంధ్రయ్య, నరసరావుపేట రైల్వే బోర్డు మెంబర్ కోమ్మినేని రవిశంకర్ అన్ని గ్రామాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాచర్లలో కూటమికి పోటెత్తిన జనం



మాచర్ల మేజర్ న్యూస్ : మాచర్ల టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి నామినేషన్ కార్యక్రమం బుధవారం వేలాది మంది టీడీపీ, జనసేన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో కోలాహలంగా జరిగింది. ముందుగా మాచర్ల పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో బ్రహ్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాచర్ల పట్టణంలో బాణసంచా కాలుస్తూ,నృత్యాలు చేస్తూ టీడీపి,జనసేన, బీజేపీ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు హంగామా చేశారు. వేలాది మంది కార్యకర్తలు తరలిరావడంతో మాచర్ల పట్టణంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ట్రాఫిక్ స్తంభించిపోయింది. కార్యకర్తలు బుధవారం ఉదయం నుండి చేరుకొని జెండాలు చేపట్టి జేజేలు కొట్టుకుంటూ పట్టణంలో హల్చల్ చేశారు.సుమారు మూడు కిలోమీటర్ల దూరం కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది.పెద్దలో వచ్చిన ప్రజలను కంట్రోల్ చేసేందుకు పోలీసులు కష్టపడాల్సి వచ్చింది. నామినేషన్ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డితో పాటు నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయులు, గురజాల టీడీపీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు,చిరుమామిళ్ళ మధు పాల్గొన్నారు. అనంతరం జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మాచర్ల లో ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరుల అరాచకాలు తారాస్థాయికి చేరాయన్నారు. మాచర్ల నియోజకవర్గంలో సమాన్యులను ఎమ్మెల్యే పిన్నెల్లి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తనని ఎమ్మెల్యే గా గెలిపిస్తే మాచర్ల లో ప్రజలకు రక్షణ కల్పిస్తానని చెప్పారు.మాచర్ల ను దోపిడీ చేసిన పిన్నెల్లి సోదరులను తరిమికొట్టాలన్నారు. టీడీపీ విజయం ప్రజా విజయంగా అభివర్ణించారు. తనకు ఇల్లు లేదు ఇల్లు లేదు అంటూ పిన్నెల్లి సోదరులు అనేకసార్లు ఎద్దేవా చేయడంతో మా అన్న నాకు ఇల్లు కట్టించాడన్నారు. కానీ మీరు ప్రజలను దోచుకుని సంపాదించిన డబ్బుతో పెద్ద పెద్ద భవంతులు కట్టుకున్నారని ఆరోపించారు. మాచర్ల నియోజకవర్గం ప్రజలు క్షేమంగా ఉండాలంటే టిడిపికి ఓటు వేసి ముఖ్యమంత్రిగా చంద్రబాబును, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శ్రీకృష్ణ దేవరాయలను గెలిపించాలన్నారు. నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో తెదేపా,జనసేన, బీజేపీ నాయకులు ఎనుముల మురళీధర్ రెడ్డి, నక్షత్ర ప్రసాదు, పులిహరి,విద్యా ధరణి మురళి, పేరువాల పుల్లారావు, యువనాయ కులు జూలకంటి అక్కిరెడ్డి,కుర్రిశివారెడ్డి, ఎమ్మార్పీ ఎస్ నాయకులు మాచర్ల రూబెన్,మాచర్ల డానియల్, జరుగుమల్ల రాజారావు, రాజబోయిన మధు, గుండాల శ్రీను ఎస్సీ సెల్ నాయకులు సాతులూరి కుమార్, బొల్లెద్దులప్రకాష్, మాచర్ల వాసు, కంభంపాటి దానం బాబు, మాచర్ల బాబు, సాతులూరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు ప్రేరణ తరగతులు



గుంటూరు, మేజర్ న్యూస్ : అనుకుంటే ప్రతి విజయం సాధ్యమేనని డాక్టర్ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు అన్నారు. స్థానిక బ్రాడీపేటలోని జి.వి.ఆర్ కోచింగ్ సెంటర్లో ఎంసెట్,ఈసెట్, పాలీసెట్, ఏపీ.ఆర్. జె సి ప్రవేశ పరీక్ష రాయబోవు విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సుబ్బారావు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి సామాన్య పేద కుటుంబాలలో పుట్టి ఎటువంటి వసతులు లేని పిల్లలు ప్రపంచంలో ఉన్నత శిఖరాలు అందుకున్నారని తెలిపారు . ఒక లక్ష్యంతో పట్టుదల క్రమశిక్షణతో మీరు అనుకున్నది సాధించవచ్చు అని ఆయన తెలిపారు. విజయం సాధించాలంటే దృఢమైన సంకల్పం పట్టుదల కావాలని, సెల్ ఫోన్, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. వ్యక్తిగత ప్రేరణ ప్రతి ఒక్కరికి అవసరం అని తెలిపారు. మీ లక్ష్యంఉన్నతంగా ఉండాలని అప్పుడే ఉన్నతమైన శిఖరాలను అభ్యర్థులు అందుకోగలరని చెప్పారు. ఈ కార్యక్రమంలో జివిఆర్ఎస్ డైరెక్టర్ తురక వీరయ్య, డాక్టర్ డి.వెంకట్రావు, డాక్టర్ శివ నాగరాజు, లెక్కలు ఉపాధ్యాయులు రవితేజ, ఆఫీస్ సిబ్బంది బి దేవరాజు, వ సంతరావు తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా బలసాని కిరణ్ కుమార్ నామినేషన్ - జనసంద్రమైన రహదారులు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: ప్రతిపాడు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి బలసాని కిరణ్ కుమార్ నామినేషన్ ప్రక్రియ బుధవారం సందడిగా సాగింది. గుంటూరు జెకెసి కాలేజ్ రోడ్డు, విజయపురి కాలనీలో గల ఇంటి వద్ద నుండి వేలాదిగా విచ్చేసిన ప్రజానీకంతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి ప్రత్తిపాడు వెళ్లారు. నియోజకవర్గ పరిధి లోని వివిధ మండలాల వై.యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, శాసన మండలి విప్ లేళ్ల అప్పి రెడ్డి, మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు, గుంటూరు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి కిలారి రోశయ్య, గుంటూరు మిర్చి డైరెక్టర్ ఇంద్ర, జడ్పిటిసి తుమ్మల సుబ్బారావు, థామస్ నాయుడు, తదితరులు కిరణ్ కుమార్ ను కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పలుచోట్ల గజమాలతో కిరణ్ కుమార్ కు స్వాగతం పలికారు. టపాసులు, తీన్మార్ డబ్బులు ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పత్తిపాడు ప్రధాన రహదారి జన సందోహంతో నిండిపోయింది ఈ సందర్భంగా కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పిఆర్కె తల్లి, సోదరి



రెంటచింతల మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల్లో మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గెలిపించాలంటు ఎమ్మెల్యే పీఆర్కే, తల్లి పిన్నెల్లి రాములమ్మ, సోదరి జవ్వాజి నాగమణి మంగళవారం రెంటచింతల లోని ఆంజనేయస్వామి మన్యం, ఆనందపేట, ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గడపగడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని, చేకూరిన లబ్ధిని తెలియజేశారు. సీఎం జగన్ నేతృత్వంలో స్థానిక నియోజకవర్గంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ఉపాధ్యక్షులు పూజల రామయ్య, జిల్లా జెసిఎస్ మొర్తల ఉమామహేశ్వర్ రెడ్డి, దేవిరెడ్డి నారపరెడ్డి, పొనుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, పులి ఓబుల్ రెడ్డి, పులి గంగిరెడ్డి, గానుగపంట బ్రహ్మారెడ్డి,పులి కోటిరెడ్డి, ఎంపీపీ పావుల సంపూర్ణమ్మ,మాజీ వైస్ సర్పంచి యెరువ ప్రమీల విజయభాస్కర్ రెడ్డి, కొమ్మారెడ్డి మర్రెడ్డి, బాపనపల్లి శ్రీనివాసరావు, గొల్లపల్లి తిరుపతయ్య, సుధాకర్ రెడ్డి, కోటేశ్వరరావు, పెద్ద సంఖ్యల అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెంటచింతల నుంచి నామినేషన్ బయలుదేరిన పసుపుదళం



రెంటచింతల మేజర్ న్యూస్ : మాచర్ల నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి నామినేషన్స్ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి నాయకులు కార్యకర్తలు వేలల్లో బైకులు ,ఆటోలు భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు, బాణసంచా కాలుస్తూ మాచర్ల గుంటూరు ప్రధాన రహదారి పసుపు మాయమైపోయింది. వేలాదిమంది కార్యకర్తలు నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చారు, విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరు న కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చపారపు అభిరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దండే శివయ్య,బోడపాటి రామకృష్ణ, గొంటు సుమంత్ రెడ్డి, మర్రి రాజ్ కుమార్, ములి రాజారెడ్డి, కాయితి రవి కృష్ణారెడ్డి, బోయిన మల్లయ్య, నీలం మల్లయ్య, అప్పయ్య, సిద్దయ్య, షేక్ బుజ్జి, మారాసు శీను, మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పొన్నూరు లో ఎన్నికల నియమావళి అబాసు పాలు



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు నలుగురు మాత్రమే అనుమతి ఉండగా బుధవారం కూటమి అభ్యర్థి దూళిపాళ్ల నరేంద్ర నామినేషన్ కార్యక్రమంలో వందలాది మంది ఆర్వో కార్యాలయం గేట్ల వద్దకు దూసుకొని వచ్చి లోపలికి వెళ్లి గందరగోళం సృష్టించారని వారు ఆరోపించారు. ఇది ముమ్మాటికి పోలీసులు, ఎన్నికల అధికారులు వైఫల్యమే కారణమని ప్రజలు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. వందలాది మంది అభ్యర్థి ధూళిపాళ్ల వెంట రాకుండా నిబంధనలను కఠిన తరం చేయలేని అధికారులపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర పదజాలంతో విరుచుకు పడ్డారు. 100 మీటర్లు దూరంలో వాహనాలు ఆపి పరిమితికి లోబడి కార్యాలయంలోకి రావాల్సి ఉండగా బుధవారం తెలుగుదేశం పార్టీ సృష్టించిన సంఘటనపై వైకాపా నాయకులు విమర్శలు గుప్పించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన పై పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ సంఘటనలో అధికారులను కూడా బాధ్యులను చేయాలని వారు కోరారు.

# బ్రహ్మారెడ్డికి బ్రహ్మారథం



మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి నామినేషన్ ర్యాలీకి నియోజకవర్గ ప్రజలు బ్రహ్మారథం పట్టారు. పట్టణమంతా జనసంద్రంలా మారింది. శ్రీశైలం రోడ్డులోని ఆంజనేయ స్వామి దేవాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జనాలతో కిక్కిరిసిపోయింది గం టల తరబడి వాహనాల రాకపోకలు స్తంభించిపో యాయి. మొదటగా ఉదయం 9 గంటలకు బ్రహ్మారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అక్కడ నుంచి అశేష జనవా హిని మధ్య ర్యాలీగా బయలుదేరి జననీరాజనాల మధ్య అంబేద్కర్ సెంటర్ చేరుకున్నారు. మొదటగా యరపతినేని మాట్లాడుతూ పిన్నెల్లి బ్రదర్స్ మాచర్ల నియోజకవర్గం నకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఈ ఐదు సంవత్సరాల పాటు టిడిపి కార్యకర్తల ను అక్రమ కేసులు పెట్టి వేధించా రని, 8 మంది బీసీ కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారని అన్నారు. బ్రహ్మారెడ్డి నియోజకవర్గానికి వచ్చాక ప్రజలకు ధైర్యం వచ్చిందని పిన్నెల్లి బ్రదర్స్ ను రేపు జరగబోవు అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు కచ్చితంగా ఇంటికి పంపిస్తారని అన్నారు. తర్వాత జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మండుటెండను సైతం లెక్కచేయకుండా నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలకు, నాయకులకు, మహిళలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పిన్నెల్లి బ్రదర్స్ నియోజకవర్గాన్ని దోచుకున్నారని ఎన్నో అరాచకాలు చేశారని, వైసిపి నాయకులు ఇకనైనా అరాచకాలు మానుకోవాలని వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వం అని తర్వాత తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా మీ కుటుంబ సభ్యుడిలా పరిష్కరిస్తానని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని, నాకు కోట్లు సంపాదించాలన్న ఆశ లేదు అని, ప్రజల కోసమే నా జీవితం అని అన్నారు. చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు నచ్చాయని అంతకన్నా ఎవరు ఎక్కువ చేయలేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, యరపతినేని శ్రీనివాసరావు, మధుబాబు, విద్యా ధరణి మురళి, కేశవరెడ్డి,యాగంటిమల్లికార్జునరావు, పట్టణ అధ్యక్షులు దుర్గారావు, కంభంపాటి అనిల్ కుమార్, నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కార్పెంటర్ షేక్ మౌలాలి కు ఆర్థిక సహాయం



పొన్నూరు మేజర్ న్యూస్ : వడ్రంగి వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తూ గుండె జబ్బు అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ మౌలాలి కు ది పొన్నూరు నిడుబ్రోలు వడ్రంగి పని వారల సేవా సంఘం తరపున బుధవారం రూ10,000 ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ది పొన్నూరు నిడుబ్రోలు వడ్రంగి పని వారల సేవా సంఘం అధ్యక్షులు బత్తిన శ్రీనివాసరావు మాట్లాడుతూ చేతి పని వారలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. వడ్రంగి పని వారిని ఆరోగ్య భీమా ఇన్సూరెన్స్ కల్పించడం ద్వారా భరోసా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నిడుబ్రోలు వడ్రంగి పని వారల సేవా సంఘం అధ్యక్షులు బత్తిన శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు లక్ష్మీ శ్రీనివాసరావు కార్యదర్శి షేక్ ఖీజర్ జానీ, జాయింట్ సెక్రెటరీ యు కోటి, ట్రెజరర్ దోప్పలపూడి విజయ్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కు తరలి రండి మనసారా ఆశీర్వదించండి



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : వైయస్సార్ సిపి సత్తెనపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా మూడోసారి తన నామినేషన్ రాష్ట్ర జల వానరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు దాఖలు చేయనున్నారు. 25న గురువారం జరిగే ఈ కార్యక్రమానికి అశేష ప్రజానీకాన్ని తరలిరావాలని పట్టణంలోని ప్రధాన వార్డులలో కుటుంబ సమేతంగా ప్రచారం నిర్వహించారు. విస్తృతంగా ప్రధాన వీధులలో పర్యటించారు. ఈ నామినేషన్ కు ఉదయం 9 గంటలకు రాజుపాలెం మండలం దేవరం పాడు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజల అనంతరం 9 గంటలకు బయలుదేరి ప్రచార వాహనంపై ర్యాలీగా రానున్నారు. సత్తెనపల్లి పట్టణంలోని ఎన్నికల అధికారి కార్యాలయంలో ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ వేడుక విజయవంటాని కై పెద్ద ఎత్తున తరలిరావాలని, నన్ను ఆశీర్వదించాలని అంబటి పట్టణ ప్రజల అభ్యర్థించారు. ఆయనతోపాటు ఆయన సతీమణి విజయలక్ష్మి ,వారి కుమార్తెలు డాక్టర్ మనోజ్ఞ , మౌనికలు , కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రధాన ఆకర్షణ నిలిచింది . గత ఎన్నికల్లో కూడా వారి ముగ్గురు కుమార్తెలు విస్తృతస్థాయిలో ప్రచారంలో పాల్గొని అంబటి విజయంలో భాగస్వాముల అయ్యారు. అదే సెంటిమెంటును కొనసాగిస్తూ వార్డులోనూ, గ్రామాలనూ వారు పర్యటించి తండ్రి గెలుపు కోసం శక్తివంచని లేకుండా పనిచేస్తున్నారు. పట్టణంలో అంబటి కుటుంబ సమేతంగా నిర్వహించిన ప్రచారానికి విశేష స్పందన లభించింది. నామినేషన్ కార్యక్రమాన్ని చారిత్రాత్మకంగా నిర్వహించేందుకు వైయస్ఆర్ సిపి నాయకులు విశేషంగా కృషి చేస్తున్నారు.

# 25న ఏపీ.ఆర్ .స్కూల్స్ కాలేజీల ప్రవేశ పరీక్ష



గుంటూరు,మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా 50 రెసిడెన్షియల్ స్కూల్స్, 50 జూనియర్ కళాశాల లు, ఒక డిగ్రీ కళాశాలలో ప్రవేశా లకు ఈనెల 25 న రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఏపీ.ఆర్.ఈ ఐ సొసైటీ సెక్రటరీ ఆర్. నరసింహా రావు తెలిపారు. 5వ తరగతి ప్రవేశానికి 6,7,8, తరగతులలో మిగిలినవి భర్తీకి ఏ పి ఆర్ ఎస్ క్యాట్ పేరుతో 145 సెంటర్లలో 26 జిల్లాలు కేంద్రాల వారీగా నిర్వహిస్తున్నామని 32666 మంది విద్యార్థులు ఈనెల 25న ఉదయం 10 నుండి 12 గంటల వరకు పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి 56949మంది, డిగ్రీ ప్రథమ సంవత్సరంలో1209, 25న మధ్యాహ్నం 2.30నుంచి 5 వరకు పరీక్ష రాయనున్నట్లు వెల్లడించారు. మొత్తం90,824 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయనున్నారని, పరీక్షలను పగడబందిగా నిర్వహించడానికి అవసరమైన సమగ్ర చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్లు ఏపీ.ఆర్.ఎస్.వెబ్సైట్లో ఈనెల 17 నుంచి అందుబాటు లో సకాలంలో డౌన్లోడ్ చేసుకుని పరీక్ష ప్రారంభానికి గంట ముందుగా ఆయా కేంద్రాలకు చేరుకోవాలని సంస్థ కార్యదర్శి ఆర్.నరసింహారావు తెలిపారు.

# బ్రహ్మారెడ్డికి బ్రహ్మారథం



మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి నామినేషన్ ర్యాలీకి నియోజకవర్గ ప్రజలు బ్రహ్మారథం పట్టారు. పట్టణమంతా జనసంద్రంలా మారింది. శ్రీశైలం రోడ్డులోని ఆంజనేయ స్వామి దేవాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జనాలతో కిక్కిరిసిపోయింది గంటల తరబడి వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. మొదటగా ఉదయం 9 గంటలకు బ్రహ్మారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ నుంచి అశేష జనవాహిని మధ్య ర్యాలీగా బయలుదేరి జననీరాజనాల మధ్య అంబేద్కర్ సెంటర్ చేరుకున్నారు. మొదటగా యరపతినేని మాట్లాడుతూ పిన్నెల్లి బ్రదర్స్ మాచర్ల నియోజకవర్గం నకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఈ ఐదు సంవత్సరాల పాటు టిడిపి కార్యకర్తలను అక్రమ కేసులు పెట్టి వేధించారని, 8 మంది బీసీ కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారని అన్నారు.బ్రహ్మారెడ్డి నియోజకవర్గానికి వచ్చాక ప్రజలకు ధైర్యం వచ్చిందని పిన్నెల్లి బ్రదర్స్ ను రేపు జరగబోవు అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు కచ్చితంగా ఇంటికి పంపిస్తారని అన్నారు. తర్వాత జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మండుటెండను సైతం లెక్కచేయకుండా నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలకు, నాయకులకు, మహిళలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పిన్నెల్లి బ్రదర్స్ నియోజకవర్గాన్ని దోచుకున్నారని ఎన్నో అరాచకాలు చేశారని, వైసిపి నాయకులు ఇకనైనా అరాచకాలు మానుకోవాలని వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వం అని తర్వాత తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా మీ కుటుంబ సభ్యుడిలా పరిష్కరిస్తానని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని, నాకు కోట్లు సంపాదించాలన్న ఆశ లేదు అని, ప్రజల కోసమే నా జీవితం అని అన్నారు. చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు నచ్చాయని అంతకన్నా ఎవరు ఎక్కువ చేయలేరని ఆయన అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ బ్రహ్మారెడ్డి దగ్గర డబ్బు కన్నా విలువైన ప్రజల ప్రేమాభిమానాలు ఉన్నాయని దానికి నిదర్శనం ఎండను సైతం లెక్కచేయకుండా వచ్చిన మిమ్మల్ని చూస్తుంటే అర్థమవుతుంది అని అన్నారు. నేను బ్రహ్మా రెడ్డి గారు కలిసి వరికపూడిసెల ప్రాజెక్టు పూర్తి చేస్తామని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, యరపతినేని శ్రీనివాసరావు, మధుబాబు, విద్యా ధరణి మురళి, కేశవరెడ్డి,యాగంటిమల్లికార్జునరావు, పట్టణ అధ్యక్షులు దుర్గారావు, కంభంపాటి అనిల్ కుమార్, నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయ వేధింపులు లేని అంబటి పాలన



సత్తెనపల్లి రూరల్ మేజర్ న్యూస్ : నియోజకవర్గ వ్యాప్తంగా రూ.2,012 కోట్ల సంక్షేమ అభివృద్ధికి రాష్ట్ర ప్రజల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు కృషి చేశారు .వీటిలో నవరత్నాలలో భాగంగా జరిగిన అభివృద్ధి పనులకురూ. 225 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేయగా ,అంబటి ప్రత్యేక చొరవ తీసుకొని మరో రూ. 85 కోట్ల అభివృద్ధి పనులు చేశారు. ఉద్యోగ అవకాశాలు కల్పించే అభివృద్ధి పనులపై అంబటి రాంబాబు ప్రత్యేక దృష్టి సారించారు. వాటిలో.. దీనిలో భాగంగా నియోజకవర్గంలోనాలుగు విద్యుత్ సబ్ స్టేషన్ల ను ఏర్పాటు చేశారు. 16 కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలనిచ్చారు. రాజుపాలెం మండలం లో నెమలిపురి ,అనుపాలెం , నకరికల్లు మండలంలో చల్లగుండ్ల అడ్డరోడ్ ,సత్తెనపల్లి రూరల్ మండలం పరిధిలో కొమెరపూడి గ్రామాలలో సబ్ స్టేషన్లను రూ. 6.74 కోట్లతో ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో ఐదు వేల జనాభా దాటిన గుండ్లపల్లి, కుంకల గుంట ,రూపెనగుట్ల, కోబాక పురం , నెమలిపురి ,అనుపాలెం గ్రామాలలో రూ 6.80 కోట్లతో త్రీఫేస్ యూనిట్ల, ట్రాన్స్ఫార్మర్లను , ప్రత్యేక విద్యుత్ స్తంభాలు లైన్లను ఏర్పాటు చేయించారు. రూ .8.80 కోట్లతో గ్రామాలలో విద్యుత్ ఆధునీకరణ పనులులో భాగంగా 07 చోట్ల పవర్ ట్రాన్స్ఫార్మర్ లకు రూ.4.30 కోట్లతో , 168 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ లకు రూ. 2.61 కోట్లు, 1167 విద్యుత్ స్తంభాలు గాను రూ. 1.61 కోట్లను నిధుల సమీకరించా రు. ఏరియా వైద్యశాల అభివృద్ధికి రూ.9 కోట్ల నిధులు సమీకరిం చారు. ప్రభుత్వ, కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సిఎస్ ఆర్ గ్రాంట్) నిధులు, మానవ వనరు లతో ప్రభుత్వ వైద్యశాలకు ఆధునిక హంగులు జోడించారు. గత పాలకుల విస్మరించిన దేవరంపాడు ఆలయాన్ని అంబటి ప్రత్యేక చొరవతో అభివృద్ధి చేశారు . సుమారు రూ.2.50 కోట్లతో స్నానఘాట్లు, సీసీ రోడ్డు నిర్మాణం, రోడ్డు డివైడర్, మెట్లు, గోపురం ఇతర అభివృద్ధి పనులు చేశారు. పిడుగురాళ్ల మార్గంలోని ఖబరస్తాన్ స్థలంలో వాణిజ్య దుకాణాలు నిర్మిస్తే కొంతమందికైనా ఆర్థిక చేయూత ఇచ్చినట్లు అవుతుందని వినూత్నంగా ఆలోచించారు. రోడ్డుకు ఆనుకొని ఉన్న ఖబర్ స్థాన్ స్థలంలో 40 దుకాణాలను నిర్మించారు. పూర్తి చేసిన గదులను ముస్లిం సామాజిక వర్గం వారికే అందించారు. నరసరావుపేట రోడ్డు లోని 23వ వార్డులో గత 35 సంవత్సరాలుగా అనుభవిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్య రాష్ట్ర జల వనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు ప్రత్యేక చొరవతో... పరిష్కారం అయింది. రూ.2.75 కోట్ల నిధులతో సాంకేతిక పరిజ్ఞానంతో వ్యర్థాలను తొలగించి స్థలాన్ని ఖాళీ చేయించారు. 50 ఏళ్లుగా ఎదురుచూస్తున్న ముస్లిం ప్రార్థన చేసుకుంటున్న మసీదు స్థలాన్ని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లి మంత్రివర్గంలో తీర్మానం చేయించి రూ. 9.65 కోట్ల విలువైన స్థలాన్ని ముస్లిం సామాజిక వర్గానికి కేటాయించేలా కృషి చేశారు. 2019 ఎన్నికలకు ముందు ఆర్యవైశ్యులకు అధికారంలోకి వస్తే గడియార స్తంభం నిర్మిస్తామని అంబటి మాట ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక నిర్మించి 2022లో మార్చి నెల 5వ దాన్ని ప్రారంభించి పట్టణానికి అంకితం చేశారు. వడియ రాజుల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పేరుతో ఒక పట్టణం ఉండటం అరుదైన సంఘటన. మరుగున పడిన ఈ వాస్తవాన్ని వెలుగులోకి తీసుకువచ్చి, సత్తెన్న విగ్రహాన్ని అంబటి ప్రత్యేక శ్రద్ధతో పట్టణ నడిబొడ్డులో ఏర్పాటు చేయించి వడ్డెరల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారు. నకరికల్లు మండలం చేజర్ల గ్రామంలో రూ.3.15 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభించారు.దీనిద్వారా నాలుగు గ్రామాలకు సాగు తాగునీరు లభిస్తుంది. 70 శాతం పనులు పూర్తి కావచ్చాయి. గెయిల్ ఆయిల్ కంపెనీ సిఎస్ఆర్ గ్రాంట్ , ఎంపి లాడ్స్ నిధులుతో రూ.4.05కోట్లతో ముస్లిం మైనారిటీలకు, ఎస్సీలకు మొత్తం 14 కమ్యూనిటీ హాల్స్ నిర్మించారు. నియోజకవర్గంలో ఈ ఐదు సంవత్సరాలలో 9.65 కోట్లతో ఆర్ అండ్ బి, పంచాయితీ శాఖల నిధులతో నూతన రహదారుల నిర్మాణం, మరమ్మత్తులు చేయించారు. ఇన్ని కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగినా ఒక్క ఆరోపణ లేకుండా అంబటి ప్రజల మన్నన పొందగలిగారు. గత ఎన్నికల్లో వచ్చిన 20,876 ఓట్ల మెజార్టీ కంటే ఒక్క ఓటు తగ్గినా నాది నైతిక పరాజయమని సాహసోపేతమైన ప్రకటన ఒక అంబటికే సాధ్యమైంది . ఇది నియోజకవర్గంలో ఆయన నిజాయితీగా, ధర్మబద్ధంగా, రాజకీయ వివక్షత లేకుండా చేసిన పరిపాలనకు నిదర్శనమని నాయకులు పేర్కొంటున్నారు. ఆయన పాటించిన రాజకీయ విలువలకు ప్రతిపక్షాలు సైతం హర్షం చేస్తున్నాయి. ప్రశంసిస్తున్నాయి. ఇంతకంటే ఇంకేం కావాలి అంబటి మళ్ళీ రావాలి అని చెప్పడానికి.

# టీడీపీ కుటుంబాల గ్రామబహిష్కరణ కేసు విచారణ

మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్ః . 2019 లో వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని ఆత్మకూరు గ్రామంలో 50 టిడిపి సానుభూతి కుటుంబాలను మరియూ జంగామేశ్వరపాడు గ్రామంలో 30 టిడిపి సానుభూతి కుటుంబాలను రాజకీయ కక్షలతో గ్రామ బహిష్కరణ చేయడం జరిగింది. ఈ విషయం పై కోర్టులో రిట్ సదరుకుటుంబాలు పిటిషన్ దాఖలు చేశారు. 2019లో వైసీపీ అధికారం చేపట్టిన తరవాత టిడిపి సానుభూతిపర కుటుంబాలపై వైసిపి నేతల దాడి చేసి,గ్రామ బహిష్కరణ చేశారని పిటిషనర్స్ తరుపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. గ్రామంలో అడుగుపెడితే చంపేస్తామంటూ వైసీపీ నేతలు బెదిరిస్తున్నారని, బెదిరింపులు తాళలేక బయటి గ్రామంలో టిడిపి సానుభూతిపరులు తల దాచుకుంటున్నారన్న పిటిషనర్స్ తరుపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలని కోర్టును కోరిన పిటిషనర్స్ తరుపు హై కోర్టు లాయర్లు పిటిషనర్స్ తరుపు వాదనలతో న్యాయస్థానం ఏకీభవించింది. బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలని, గ్రామంలో ప్రశాంత జీవనం కల్పించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. పిటిషనర్స్ తరుపున న్యాయవాదులు నర్రా శ్రీనివాస్,ముప్పాల బాలకృష్ణ వాదనలను వినిపించారు.

# మలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఛాంబర్లో. బుధవారం ,ప్రపంచ మలేరియ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా డాక్టర్ కే విజయలక్ష్మి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ, ఈ సంవత్సరం నినాదం అయిన "ప్రపంచ వ్యాప్తంగా సమానత్వం కోసం మలేరియా వ్యతిరేక పోరాటాన్ని ఉధ్రుతం చేద్దాం" లక్ష్యం సాధించడంలో భాగంగా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనుట, నీటి నిల్వలను నివారించుట, సాయంత్రం 5 గంటలకు దోమలు ఇంట్లోకి రాకుండా తలుపులు, కిటికీలు మూసివేయుట, వేప పొగ వేయుట, మెష్ డోర్స్ ఏర్పాటు చేసుకొనుటకు, దోమతెరలు వాడుట, లార్వా మరియు దోమల నివారణ చర్యలైన అబే ట్ పిచకారి చేయుట, కొబ్బరి చిప్పలు, టీ కప్స్, టైర్స్, పూల కుండీ లలో నిల్వ ఉన్న నీటిని తొలగించుట లాంటి చర్యలు తీసుకోవాలని, ఎండలు తీవ్రంగా ఉన్న రీత్యా, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటలలోపు బహిరంగ ప్రదేశాలలో తిరగరాదని, కాటన్ మరియు లైట్ కలర్ దుస్తులు ధరించాలని, ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని, వడదెబ్బ లక్షణాలు అయిన తలతిరగడం, వాంతులు, 103 డిగ్రీలకు మించిన జ్వరం ఉన్న వారిని వెంటనే నీడకు తీసుకొని వచ్చుటకు, బట్టలు వదులు చేసి ఫ్యాన్ క్రింద కూర్చోబెట్టా లి, ఏసీ లో ఉంచి చికిత్స చేయడం ఉత్తమం, పరిస్థితి తీవ్రంగా ఉంటే సెలైన్ కోసం ఆసుపత్రి కి తరలించాలి అని తెలియజేస్తూ, వాడదెబ్బ మరియు డయేరియాపై జిల్లా కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని,రేపు ఉదయం 8.30 కు ప్రపంచ మలేరియా దినం పై ఆరోగ్య శాఖ సిబ్బంది తో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయనన్, జిల్లా మలేరియా అధికారి, రాజు నాయక్, ఏ. యమ్. ఓ, గణేష్, ఎం.పీ.హెఛ్.ఇ.ఓ, జయప్రసాద్, డెమో, వెంకటేశ్వర్లు డిప్యూటీ డెమో, మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

## నారా లోకేష్, గల్లా మాధవి సమక్షంలో టిడిపిలోకి వలసల పరంపర



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గనికి చెందిన బిసి సెల్ నగర అధ్యక్షుడు, వడ్డెరసంఘ నేత పల్లపు శివరామకృష్ణ, పాదాల మధు, అబ్దుల్ ఖాన్, కాటమాల అశోక్, మహమ్మద్ రఫీ టిడిపిలో చేరారు. వారందరికీ నారా లోకేష్ గారు పసుపుకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువ నేత నారా లోకేష్ గారు మాట్లాడుతూ జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు అన్నివర్గాల ప్రజలు కలసి రావాలని కోరారు. గు భవిష్యత్తు కోసం కలసివచ్చే వారందరికీ తెలుగుదేశం పార్టీ ద్వారాలు తెరిచే ఉంటాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక కొత్తగా వస్తున్న వారి సేవలను వినియోగించుకుంటామని చెప్పారు. అలాగే గుంటూరు పశ్చిమ నుండి గల్లా మాధవిని భారీ మెజారిటీతో గెలిపించి, అసెంబ్లీకి పంపించాలన్నారు.

## గుంటూరు పశ్చిమ తెదేపా అభ్యర్థి మాధవిని గెలిపించండి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని 36వ డివిజన్ లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి గల్లా మాధవి తో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మన్నవ మోహనకృష్ణ కోరడం జరిగింది. అనంతరం మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ జగన్ అరాచక పాలన అరికట్టి ప్రజలకు టిడిపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అందుకు నిదర్శనంగా సూపర్ సిక్స్ పథకాలు భరోసాగా ఉన్నాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రజలు సహకరించాలని మన్నవ మోహన కృష్ణ కోరారు. సూపర్ సిక్స్ పథకాల గురించి పొందుపరిచిన కరపత్రాలను ప్రతి ఇంటికి అందజేశారు. ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో అధికారం లోకి రావాల్సిన ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారు.

## పింఛన్లు ఇంటివద్దే ఇచ్చేలా ఆదేశించండి: ఈసీకి చంద్రబాబు లేఖ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పింఛన్‌దారులకు మే నెల పింఛను వారి ఇంటి వద్దే ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘానికి తెదేపా అధినేత చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు చంద్రబాబు రాసిన లేఖను ఆ పార్టీ నేత, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ ఈసీకి అందజేశారు. పింఛన్ల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఏర్పాట్లు చేసినట్లు కనిపించలేదని లేఖలో పేర్కొన్నారు. “ఏప్రిల్ నెలలో ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను అడ్డుపెట్టుకొని పింఛన్ దారులను జగన్ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసింది. పింఛను పంపిణీకి సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో దాదాపు 33 మంది వృద్ధులు ఎండవేడి తట్టుకోలేక మృతి చెందారు. వైకాపా దుర్మార్గపు ఆలోచనలతో, రాజకీయ ప్రయోజనాల కోసం వారి జీవితాలతో ఆడుకోవడం సరికాదు. జవహర్‌రెడ్డి.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉండి.. జగన్ రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చే విధంగా వ్యవహరిస్తున్నారు”అని లేఖలో పేర్కొన్నారు. “మే నెల పింఛన్ పంపిణీకి ఇంకా ఐదు రోజులే సమయం ఉంది. గ్రామస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నందును ఇంటింటికీ పింఛను పంపిణీని రెండు రోజుల్లో పూర్తిచేసే అవకాశం ఉందన్నారు. ఇంటి వద్దనే పింఛను పంపిణీ జరుగుతుందున్న సమాచారాన్ని లబ్ధిదారులకు చేరవేయాలని కోరారు. పింఛన్లు ఇవ్వకుండా ఈ అంశాన్ని ప్రతిపక్షాలపై నెట్టాలని చూస్తున్నారు. 62వేల మంది వాలంటీర్లతో రాజీనామా చేయించి.. ఇప్పుడు వారిని పోలింగ్ ఏజెంట్లుగా నియమించేందుకు వైకాపా కుట్ర పన్నుతోంది. ఈసీకి ఉన్న అపరిమిత అధికారాలను ఉపయోగించి.. వాలంటీర్లుగా చేసిన వారు పోలింగ్ ఏజెంట్లుగా ఉండకుండా ఆదేశాలు ఇవ్వాలి”అని ఈసీని కోరారు.

## ఏపీ ఇంటెలిజెన్స్ డీజీగా విశ్వజిత్, విజయవాడ సీపీగా రామక్రిష్ణ




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఏపీ ఇంటెలిజెన్స్ డీజీగా కుమార్ విశ్వజిత్, విజయవాడ పోలీస్ కమిషనర్‌గా పీహెచ్‌డీ రామక్రిష్ణను నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులపై ఎన్నికల సంఘం నిన్న బదిలీ వేటు వేసిన విషయం తెలిసిందే. వీరి స్థానాల్లో వేరే అధికారులను నియమించేందుకు వీలుగా... ఒక్కో పోస్టుకు ముగ్గురేసి ఐపీఎస్ అధికారుల పేర్లతో బుధవారం మధ్యాహ్నం 3 గంటల్లోగా ప్యానల్ సమర్పించాలని సీఎస్ జవహర్‌రెడ్డికి ఆదేశాలు జారీచేసింది. నిఘా విభాగాధిపతి పోస్టు కోసం అదనపు డీజీ, అంతకంటే ఎక్కువ హోదా కలిగిన అధికారుల వివరాల్నే పంపాలని పేర్కొంది. రాష్ట్రప్రభుత్వం పంపిన ప్యానెల్‌ను పరిశీలించిన అనంతరం ఈసీ తుది నిర్ణయం తీసుకుంది. కొత్తగా నియమితులైన అధికారులు గురువారం ఉదయంలోగా బాధ్యతలు చేపట్టాలని ఈసీ ఆదేశించింది. అధికార వైకాపాతో అంటకాగు తూ... గత ఐదేళ్లుగా ఆ పార్టీ అరాచకాలకు అడుగడుగునా కొమ్ముకాస్తూ వచ్చిన ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులపై ఎన్నికల సంఘం ఎట్టకేలకు బదిలీ వేటు వేసింది. నిఘా విభాగాధి పతి పీఎస్‌ఆర్ ఆంజనేయులు, విజయవాడ నగర పోలీసు కమిషనర్ కాంతిరా ణా... ఎన్నికల షెడ్యూలు వచ్చాక కూడా వైకాపాకు అనుకూలంగా ఏకపక్షంగా పనిచేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీలు ఇచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపిన ఎన్నికల సంఘం చివరికి వారిద్దరిపై చర్యలు తీసుకుంది. తర్వాత స్థానాల్లో ఉన్న అధికారులకు బాధ్యతలు అప్పగించి, తక్షణమే విధుల నుంచి రిలీవ్ కావాలని ఆదేశించింది. సార్వత్రిక ఎన్నికలు పూర్తయ్యేవరకూ వారికి ఎన్నికల సంబంధిత విధులేవీ అప్పగించొద్దని ఆదేశించిన విషయం తెలిసిందే.

## టీడీపీ కుటుంబాల గ్రామబహిష్కరణ కేసు విచారణ



మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్ : 2019 లో వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని ఆత్మకూరు గ్రామంలో 50 టిడిపి సానుభూతి కుటుంబాలను మరియూ జంగామేశ్వరపాడు గ్రామంలో 30 టిడిపి సానుభూతి కుటుంబాలను రాజకీయ కక్షలతో గ్రామ బహిష్కరణ చేయడం జరిగింది. ఈ విషయం పై కోర్టులో రిట్ సదరుకుటుంబాలు పిటిషన్ దాఖలు చేశారు. 2019లో వైసీపీ అధికారం చేపట్టిన తరవాత టిడిపి సానుభూతిపర కుటుంబాలపై వైసిపి నేతల దాడి చేసి,గ్రామ బహిష్కరణ చేశారని పిటిషనర్స్ తరుపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. గ్రామంలో అడుగుపెడితే చంపేస్తామంటూ వైసీపీ నేతలు బెదిరిస్తున్నారని, బెదిరింపులు తాళలేక బయటి గ్రామంలో టిడిపి సానుభూతిపరులు తల దాచుకుంటున్నారన్న పిటిషనర్స్ తరుపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలని కోర్టును కోరిన పిటిషనర్స్ తరుపు హై కోర్టు లాయర్లు పిటిషనర్స్ తరుపు వాదనలతో న్యాయస్థానం ఏకీభవించింది. బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలని, గ్రామంలో ప్రశాంత జీవనం కల్పించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. పిటిషనర్స్ తరుపున న్యాయవాదులు నర్రా శ్రీనివాస్,ముప్పాల బాలకృష్ణ వాదనలను వినిపించారు.

## సత్తెనపల్లిలో విద్యుత్ శాఖ అధికారి నిర్వాకం

సత్తెనపల్లి,మేజర్ న్యూస్: పట్టణంలోని ఓ ఎలక్ట్రికల్ దుకాణంలో స్థానిక విద్యుత్ శాఖ అధికారి వస్తువులు కొనుగోలు చేశారు.వస్తువుల మొత్తానికి దుకాణం సిబ్బంది లెక్క కట్టి బిల్లు ఇచ్చారు.బిల్లు చూసి తాను విద్యుత్ శాఖ అధికారి అని సగం ధరకే వస్తువులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు.అలా ఇవ్వటం కుదరదు అని సిబ్బంది చెప్పటంతో వెంటనే అక్కడ నుండి వెళ్లిన అధికారి ఆ దుకాణంలో మీటర్లు సరిగా లేవని అర గంటలో నోటీస్ పంపించాడు.విషయం తెలుసుకున్న షాపు యజమాని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా పిర్యాదు చేసాడు. తన దుకాణంలో అన్ని సక్రమంగానే ఉన్నాయని ఒకవేళ ఏదైనా లోపం ఉంటే వివరణ అడగాలన్నారు. కేవలం తక్కువ ధరకే వస్తువులు ఇవ్వలేదన్న అక్కసుతో,కక్షపూరితంగా వెంటనే నోటీస్ పంపటం సమంజసం కాదని షాపు యజమాని వాపోయాడు.

## సమన్వయంతో నే కూటమి గెలుపు - నసీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : కూటమి పార్టీలంటే తెదేపా, జనసేన, భాజపా అని, రాష్టాభివృద్ధి కోసమే కలసి పని చేయాలనీ కూటమి పార్టీల పెద్దలు నిర్ణహించారని కూటమి తూర్పు నియోజకవర్గ అభ్యర్థి మొహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. బుధవారం పాత గుంటూరు లో జరిగిన తూర్పు నియోజకవర్గ జనసైనికుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ వైస్సార్సీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ధైర్యంగా పోరాడుతున్నారని, ఆయన స్ఫూర్తితో ఎక్కువగా యువకులు రాజకీయాల్లోకి వస్తున్నారని, రానున్న ఎన్నికల్లో యువత మంచి భవిష్యత్ కోసం వైయస్సార్సీపీ ప్రభుత్వాన్ని పారద్రోలాలని పిలుపునిచ్చారు. ఏదైనా జన సైనికులకు సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కూటమి గెలుపు కోసం జనసైనికులు చేస్తున్న కృషి మరువలేదని తెలిపారు. అదేవిధంగా పార్లమెంట్ అభ్యర్థి పేమ్మసాని చంద్రశేఖర్ ను, తనను అఖండ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. జనసేన నగర అధ్యక్షుడు నేరెళ్ల సురేష్ మాట్లాడుతూ వైస్సార్సీపీ ప్రభుత్వం గద్దె దించటమే లక్ష్యంగా పవన్ కళ్యాణ్, నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్న దృష్ట్యా వారి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావటానికి ప్రతి ఒక్కరు పాటు పడాలని తెలిపారు. కార్యక్రమం లో జనసేన నాయకులు బిట్రగుంట మల్లిక,కొండూరు కిషోర్ కుమార్, నాదెండ్ల రాము, ఆనంద్ సాగర్, ఆషా, రమాదేవి, మల్లేశ్వరి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేటలో కావటి మనోహర్ పరిస్థితి కట కట

- పేటలో ఎదురీదుతున్న కావటి
- ముందే చేతులెత్తేశాడని క్యాడర్ లో నైరాశ్యం
- ప్రచారంలో పూర్తిగా వెనుకంజలో వున్న మనోహర్
- కాపు నాయకుడని ఏరికోరి సీటిచ్చిన జగన్మోహన్ రెడ్డి
- అదే కాపు సామాజిక వర్గాన్ని గాలికి వదిలేసిన వైనం
- ఓట్లేస్తే ఎమ్మెల్యే అవుతా లేకుంటే తిరిగి గుంటూరు మేయర్‌గా వెళతా

# కావటి రాజకీయం చీకటి..!





**చిలకలూరిపేట, మేజర్ న్యూస్** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వివిధ సర్వేల ఆధారంగా చిలకలూరిపేట సీటును కాపు సామాజిక వర్గానికి కేటాయించాలని నిర్ణయానికి వచ్చి ముందుగా మల్లెల రాజేష్ నాయుడుకి కేటాయించారు. తదనంతరం జరిగిన పరిణామాల్లో భాగంగా ఏరికోరి గుంటూరు మేయర్ గా వున్న కావటి మనోహర్ నాయుడికి టిక్కెట్ కేటాయించారు. అయితే కావటి ప్రచారంలో పూర్తిగా వెనుకంజలో వున్నారని చెబుతున్నారు. ముందే ఓటమి ఒప్పుకున్నారా అనే సందేహం క్యాడర్ లో నెలకొందని చెబుతున్నారు. కష్ట పడకుండా వచ్చిన సీటు కాబట్టే గెలుపోటముల పై పెద్దగా బెంగ లేదని చెబుతున్నారు. ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే ఎమ్మెల్యే అవుతా లేకుంటే తిరిగి గుంటూరు మేయర్ గా కొనసాగుతా అని సన్నిహితుల వద్ద చెబుతున్నట్లు తెలిసింది. ముక్కు మొహం తెలియని , పార్టీ పట్ల బాధ్యత లేని ఇటువంటి లీడర్లను తమ మీదకు రుద్దారని , తమ రాజకీయ జీవితం చీకటి చేశారని వైసీపీ క్యాడర్ నైరాశ్యంలో వున్నట్లు తెలుస్తోంది.

**పల్నాడు మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు ముందే ఓటమి ఒప్పుకున్నారా ? క్యాడర్ ను , నాయకులను పూర్తిగా విస్మరిస్తున్నారా ? పెట్టేబేడ సర్దుకుని గుంటూరుకు వెళ్లేందుకు సిద్ధం అయ్యారా ? వంటి అనేక ప్రశ్నలకు అవుననే సమాధానం వినిపిస్తోంది. కారణం ఆయన ప్రచారంలో వ్యవహరిస్తున్న తీరు. ఓటమి భయంతోనే పార్టీ క్యాడర్ తో, నాయకులతో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. పెద్దగా కష్ట పడకుండానే పార్టీ టికెట్ ఇచ్చింది , ఖర్చు చేసేందుకు పార్టీ ఫండ్ ఇచ్చింది ప్రజలు ఓట్లేస్తే గెలుస్తా లేకుంటే తిరిగి గుంటూరు వెళ్లి మేయర్ పదవిలో కొనసాగుతా అని సన్నిహితుల వద్ద చెబుతున్నట్లు సమాచారం. అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో వున్న అభ్యర్థిని మార్చి మరీ మనోహర్ కి సీటు కేటాయిస్తే ఈ విధంగా ముందే ఓటమి అంగీకరించినట్లు వ్యవహరించడం ఎంత వరకు సబబని పార్టీ క్యాడర్ చెవులు కొరుకుంటున్నాయి.

పార్టీ పట్ల , పార్టీ క్యాడర్ పట్ల నిబద్ధత లేని కావటి మనోహర్ వంటి నాయకులను పల్నాడు జిల్లాలో ప్రతిష్టాత్మకమైన చిలకలూరిపేట కు కేటాయించడం వైసీపీ అధిష్టానం చేసిన అతిపెద్ద తప్పిదమని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే చిలకలూరిపేటలో ఓటమి ఖాయమని ముందుగానే గ్రహించడంతోనే కావటి మనోహర్ వ్యవహారశైలి ఈ విధంగా వుందని , పేటలో మనోహర్ పూర్తిగా గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. చివరి వరకు పోరాడకుండా ముందే చేతులెత్తేశాడని క్యాడర్ లో నైరాశ్యం కనిపిస్తుంది. అందుకే ప్రచారంలో పూర్తిగా వెనుకంజలో ఉన్నాడని చెబుతున్నారు. కాపు నాయకుడని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏరికోరి సీటిస్తే నియోజకవర్గంలోని అదే కాపు సామాజిక వర్గాన్ని గాలికి వదిలేసినట్లు చెబుతున్నారు. కావటి మనోహర్ నాయుడి తీరుతో తమ రాజకీయ జీవితం పూర్తిగా చీకటి మయం అయ్యిందని చిలకలూరిపేట నియోజకవర్గ వైసీపీ క్యాడర్ వేదన చెందుతున్నారు.

## నారా లోకేష్, గల్లా మాధవి సమక్షంలో టిడిపిలోకి వలసల పరంపర



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి ఆధ్వర్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గనికి చెందిన బిసి సెల్ నగర అధ్యక్షుడు, వడ్డెరసంఘ నేత పల్లపు శివరామకృష్ణ, పాదాల మధు, అబ్దుల్ ఖాన్, కాటమాల అశోక్, మహమ్మద్ రఫీ టిడిపిలో చేరారు. వారందరికీ నారా లోకేష్ గారు పసుపుకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువనేత నారా లోకేష్ గారు మాట్లాడుతూ జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు అన్నివర్గాల ప్రజలు కలసి రావాలని కోరారు. గు భవిష్యత్తు కోసం కలసివచ్చే వారందరికీ తెలుగుదేశం పార్టీ ద్వారాలు తెరిచే ఉంటాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక కొత్తగా వస్తున్న వారి సేవలను వినియోగించుకుంటామని చెప్పారు. అలాగే గుంటూరు పశ్చిమ నుండి గల్లా మాధవిని భారీ మెజారిటీతో గెలిపించి, అసెంబ్లీకి పంపించాలన్నారు.

## గుంటూరు ఫ్యాక్ట్స్ సోషల్ మీడియాపై కేసు నమోదుకు ఆదేశాలు

**గుంటూరు, మేజర్ న్యూస్** గల్లా రామచంద్రరావు ప్రతిష్ఠ దెబ్బతినేలా ఆయన వ్యాపారాలలో నష్టం వచ్చినట్లుగా, అప్పుల పాలైనట్లుగా ఎలాంటి ఆధారాలు లేకుండా "గుంటూరు ఫ్యాక్ట్స్" అనే సోషల్ మీడియా లో తప్పుడు వార్త ప్రచురించడంపై సదరు గల్లా రామచంద్రరావు సంబందిత అదికారులకు ఫిర్యాదు . చేశారు.. ఫిర్యాదు స్వీకరించిన అధికారులు విచారించి తగు చర్యలు తీసుకొంటారని తెలిపారు. గల్లా రామచంద్రరావు మాట్లాడుతూ తనపై చేసిన ఆరోపణలు ఖండిచారు. పోస్టులు పెట్టే వారి కంపెనీల లాగా మా కంపెని సరిగా లేదని చెప్పడం, అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు . తమ కంపెని ఎంతో మంది కష్టమర్ల ఆధరాభిమానాలు పొందారని ఇలాంటి మోసపూరిత వ్యాఖ్యలు మా కష్టమర్లు నమ్మరని, తప్పుడు సమాచారంతో సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కష్టమర్లు, ప్రజలు ఇలాంటి మోసపూరిత కథనాలను నమ్మ వద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నాదెండ్ల నామినేషన్ భారీగా తరలివచ్చిన జనసేన, తెదేపా, బిజెపి కార్యకర్తలు

### ఫ్రాక్లేన్ సహాయంతో గాజు గ్లాసు గుర్తు వినూత్న ప్రదర్శన





**తెనాలి, మేజర్ న్యూస్** సార్వత్రిక ఎన్నికలలో భాగంగా తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ అభ్యర్దిగా నాదెండ్ల మనోహర్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు.సర్వమత ప్రార్థనలు,పలు ఆలయాల్లో పూజలు చేశారు. అనంతరం ఐతానగర్ నుంచి మొదలై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి చాకలి చెరువు మీదగా గాంధీ చౌక్ మీదగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో విసిగి వేశారిపోయిన ప్రజలు కూటమి ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారన్నారు.ఐదేళ్లల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి నోచుకోలేదని సంక్షేమం అనే ముసుగులో ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రాకపోవడం బాధాకరమన్నారు.రాష్ట్ర ప్రజలంతా కూటమి ప్రభుత్వం ఏర్పాటు కొరకు ఎదురు చూస్తున్నారు.ఈ రాక్షస పాలనకు చమరగీతం పాడే రోజులు మరి కొద్ది రోజుల్లోనే ఉందన్నారు.చంద్రబాబునాయుడు,పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు.ఇన్నేళ్ల స్వాతంత్ర్యంలో రాష్ట్రంలో ఇలాంటి పాలన గతెన్నడు చూడలేదన్నారు.మీ బిడ్డను నమ్మండి మీ బిడ్డను నమ్మండని చెప్పే జగన్మోహన్ రెడ్డి సొంత చెల్లెలకే న్యాయం చేయలేనోడు రాష్ట్రానికి ఏమి చేస్తాడన్నారు.రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి మరో శ్రీలంకలా రాష్ట్రాన్ని తయారు చేస్తారన్నారు.ఐదేళ్లు అధికారం ఇస్తేనే అరాచకం చేశాడని మరలా అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అంధకారం చేస్తారని తెలిపారు.

**నామినేషన్ కు భారీగా తరలివచ్చిన తమ్ముళ్ళు,జన సైనికులు**

వైసీపీ పాలనలో విసిగివేసారిపోయిన ప్రతి ఒక్కరు నాదెండ్ల మనోహర్ నామినేషన్ కు భారీగా తరలివచ్చి నాదెండ్ల మనోహర్ ని భారీ గజామాలలు,పూలదండలతో హారతుల నడుమ నామినేషన్ కార్యక్రమం భారీగా నిర్వహించారు.మనోహర్ నామినేషన్ తో బోసు రోడ్డు పసుపు,ఎరుపు మయమైంది.ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,తెనాలికి ఎమ్మెల్యే మనోహర్ అని నినాదాలు చేశారు.భారీ ఊరేగింపుతో మనోహర్,మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని తీసుకువచ్చారు.వందలాది ఫ్లెక్ఆర్డులు,పెద్ద పెద్ద తెదేపా, జనసేన జెండాలతో పండుగ వాతావరణాన్ని తలపించారు.బుధవారం ఉదయం నుంచే తెనాలిలో పార్టీ జెండాలతో డీజేలతో మారుమ్రోగింది.చిన్న,పెద్ద ఎండను సైతం లెక్కచేయకుండా నామినేషన్ లో పాల్గొని అయిపోయేంతవరకు తెదేపా, జనసేన, బీజేపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.